రాగం : తాళం : గానం :

రచన : కలగ కృష్ణమోహన్ సంగీతం : కె. రామాచారి

# 48. మనసు

ప || మనసులోని మనసా! నీకూ తెలియదా
మరపురాని వేదనలే ఈ ప్రేమ పయనంలో
మనకు మిగులు శోధనలే ఇంకా తెలియదా || మనసు ||

చ ||1 మమతలూరు మనసుపై పూయు వలపుగాయాలే
మరువలేని మమతకై ఆలపించు గేయాలే
ఇదే బతుకు ఇంతే బతుకు ఇంతే తెలియదా
మనకు మిగులు శోధనలే ఇంకా తెలియదా || మనసు ||

చ ||2 మనసులోని జ్ఞాపకాల మౌనంలో జీవిస్తూ
మరిలేవని నిదురలోకి గానంలా ప్రవహిస్తూ
పరిమళించిపోవు బ్రతుకు అంతే తెలియదా
మనకు మిగులు శోధనలే ఇంకా తెలియదా || మనసు ||